జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

NIZAMABAD EDITION

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ 22 ఆదివారం, నవంబర్ 2026 సంపుటి:16 సంచిక :290 వెల:రూ.1/- పేజీలు : 09

RNI No. TELTEL/2010/35558



Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

దోమకొండ మండల కేంద్రంలోని పీపీసీ మరియు పీఎస్ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి, కేంద్రాల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

వివరాలు 2లో



ఘనంగా గిరి ప్రదక్షిణ

గోవిందా.... నామ నామస్మరణతో మార్మోగిన నింబాచలం

భక్తి శ్రద్ధలతో వెంట నడిచిన భక్తజనం



భీమ్ గల్ నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన నింబాచల క్షేత్రంపై కార్తీక మాస బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవముగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం భక్తి శ్రద్ధలతో శ్రీ వారి ఆయుధమైన చక్రస్వాముల వారి కొండ ప్రదక్షిణ కార్యక్రమాన్ని కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఉదయం నిత్యం మాదిరిగానే గర్భాలయంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం తులసీ, విష్ణువుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

వివరాలు 2లో



అపర భగీరథుడు ఎమ్మెల్యే మదన్ మోహన్

- గ్రామీణ తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి రూ.2.78 కోట్ల నిధులు మంజూరు

ఎల్లారెడ్డి, నవంబర్ -21 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలకు పరిష్కారం చూపాలనే సంకల్పంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామాల్లో పర్యటించిన సందర్భాల్లో ప్రజలు తమ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

వివరాలు 2లో



శబ్దిపూర్ తండాలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా - భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

కామారెడ్డి రూరల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని కామారెడ్డి మండలం శబ్దిపూర్ తండా గ్రామ పంచాయతీలో శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భరోసా కల్పించడమే లక్ష్యంగా పథకం వివరాలను ప్రజలకు తెలియజేస్తూ కుటుంబాల వివరాల నమోదు ప్రక్రియ చేపట్టారు.గ్రామ సర్పంచ్ సీతారాం, ఉప సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని మొత్తం 130 కుటుంబాలకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారు.

వివరాలు 2లో



బిజేపి చీఫ్ నితిన్ నబిన్ పర్యటన రద్దు

- డిసెంబర్ లో జిల్లాకు అమిత్ షా పర్యటన

- పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

భారతీయ జనతా పార్టీ చీఫ్ నితిన్ నబిన్ ఈ నెల 23 నాటి నిజామాబాద్ పర్యటన రద్దయిందని ఎంపీ అర్వింద్ ధర్మపురి తెలిపారు. శనివారం బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరులతో ఎంపీ మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో ఒక్కరోజే కార్యక్రమాల వలన ఇబ్బందుల కారణంగా నిజామాబాద్ లో నితిన్ నబిన్ రావడం కుదరడం లేదని, ఆయన కరీంనగర్ లో పర్యటిస్తారని తెలిపారు.

వివరాలు 2లో



హరిజనవాడలో నీటి కష్టాలకు పరిష్కారం

సమస్య తెలిసిన వెంటనే కొత్త మోటార్

ఏర్పాటు చేసిన సర్పంచ్ యాదగిరి గౌడ్

కాలనీవాసుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే స్పందన..

సర్పంచ్ చొరవపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ పాలకవర్గం ముందుకు సాగాలని నిరూపిస్తూ గూడెం గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ తన చొరవను చాటుకున్నారు. కామారెడ్డి మండలం గూడెం గ్రామంలోని హరిజనవాడ కాలనీలో నెలకొన్న నీటి కొరత సమస్యపై స్పందించిన ఆయన, కాలనీకి స్వయంగా వెళ్లి ప్రజల ఇబ్బందులను పరిశీలించారు.నీటి కోసం ఇబ్బందులు

వివరాలు 2లో



హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



02

పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం : ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

- నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లకు చెందిన 544 మందికి చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ
- ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం

నిజామాబాదు రూరల్, సిరికొండ ప్రజా జ్యోతి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే తమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు.శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్లకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 544 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.డివిజన్ల వారీగా: కాలూరు--ఖానాపూర్‌లో 145, గూపన్‌పల్లిలో 59, మాధవ్‌నగర్‌లో 61, బోర్గాం (పి)లో 87, సారంగాపూర్‌లో 143, ముబారక్‌నగర్‌లో 49 మందికి పింఛన్లు మంజూరయ్యాయి.

వివరాలు 2లో



మొదటిపేజీ తరువాయి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ

కొనుగోలు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, ధాన్యం సేకరణలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు సకాలంలో సేవలు అందిస్తూ, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎం శ్రీకాంత్, తహసీల్దార్ ఆర్. సప్న, సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

అపర భగీరథుడు ఎమ్మెల్యే మదన్ మోహన్

ప్రజల విజ్ఞప్తిని తన సొంత బాధ్యతగా భావించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తాగునీటి సమస్యల పరిష్కారం కోసం రూ. 2.78 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కీలక కృషి చేశారు.ఈ నిధులతో మూడు మండలాల పరిధిలోని 73 గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి అవసరమైన పనులు చేపట్టనున్నారు.ఎల్లారెడ్డి మండలంలోని 14 గ్రామాలు, లింగంపేట్ మండలంలోని 38 గ్రామాలు,నాగిరెడ్డిపేట్ మండలంలోని 21 గ్రామాలకు నిధులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీరు అందించడం ప్రాథమిక అవసరమే కాకుండా, ప్రతి కుటుంబానికి సంబంధించిన ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేశానని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

బిజేపి చీఫ్ నితిన్ నబిన్ పర్యటన రద్దు

డిసెంబర్ మాసంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటన ఉంటుందని బిజేపి నేత సునీల్ బన్సాల్ ఖరారు చేశారన్నారు. సీఎం రేవంత్ ఏనాడు కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన లేదు, రేవంత్ రెడ్డి ఎన్నడూ కూడా జై తెలంగాణ అనలేదు అన్నారు. కేసీఆర్ ప్రాణమిత్రుడు ఉత్తమ్ కుమార్ ను గెలిపించేందుకు అమరుడు శ్రీకాంతాచారి తల్లి కి హుజుర్ నగర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ ను గెలిపించేందుకు ఆనాడు శంకరమ్మ ను బలి చేశారని, కవిత ఓడిపోతే ఎమ్మెల్సీ ఇచ్చిన కేసీఆర్ శంకరమ్మ కు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ పాలన లో కాళేశ్వరం డిజైన్ లో లోపాలు ఉంటే తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రిపేర్ చేయడంలో విఫలమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సునామీ సృష్టిస్తుందని జోస్యం చెప్పారు. కేటీఆర్ గర్జన సభలు కాదు తొందరపాటు చర్య అని ఎంపీ అర్వింద్ అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని, తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఘనంగా గిరి ప్రదక్షిణ

గిరి ప్రదక్షిణకు పోలీసు బందోబస్తు

గిరి ప్రదక్షిణ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భీంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పొన్నం సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై చిరంజీవితో పాటు సివిల్ పోలీసులు, మహిళా పోలీసులు విధులు నిర్వహించి ప్రదక్షిణ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించారు.





మొదటిపేజీ తరువాయి

హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే తమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్లకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 544 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. కాలూరు--ఖానాపూర్‌లో 145, గూపన్‌పల్లిలో 59, మాధవ్‌నగర్‌లో 61, బోర్గాం (పి)లో 87, సారంగాపూర్‌లో 143, ముబారక్‌నగర్‌లో 49 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్తగా అర్హులకు పింఛన్లు మంజూరు చేసిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు రాష్ట్రంపై మోపిన అప్పుల భారం కారణంగా కొన్ని పథకాల అమలులో ఆలస్యం జరుగుతున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హత ఉండి ఇప్పటివరకు పింఛన్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రానున్న రోజుల్లో దశలవారీగా అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు.

శబ్దిపూర్ తండాలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం జరిగినా ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అండగా నిలవనుంది.రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 20 నుంచి డిసెంబర్ 18 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గ్రామస్థాయిలో అర్హులైన కుటుంబాలను గుర్తించి, వారి వివరాలను సేకరించి ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.

18 నుంచి 59 సంవత్సరాల వారికి అర్హత

ఈ పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం ద్వారా ఆర్థిక రక్షణ కల్పించడమే పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబం పథకంలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీఓ త్రివేద్, గ్రామ కార్యదర్శి భరత్వాచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం : ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ...గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్తగా అర్హులకు పింఛన్లు మంజూరు చేసిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు రాష్ట్రంపై మోపిన అప్పుల భారం కారణంగా కొన్ని పథకాల అమలులో ఆలస్యం జరుగుతున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హత ఉండి ఇప్పటివరకు పింఛన్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రానున్న రోజుల్లో దశలవారీగా అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ అని, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయడమే కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, గత ప్రభుత్వ అప్పులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పెద్ద పెద్ద వ్యాపారాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నామని, ఇందుకోసం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల చొప్పున మూడేళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని మించి రూ. 79 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని తెలిపారు.దివ్యాంగులకు నెలకు రూ. 4,016, ఇతర అర్హులైన పింఛన్‌దారులకు నెలకు రూ. 2,016 చొప్పున చేయూత పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ టవర్స్ ద్వారా పేదలకు గృహ వసతి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు భద్రత కల్పించేందుకు గతంలో రైతులకు మాత్రమే పరిమితమైన బీమా సౌకర్యాన్ని విస్తరించి, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి రూ. 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా లేని అనేక సంక్షేమ పథకాలను తెలంగాణలోని ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2047 నాటికి తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రైజింగ్ తెలంగాణ--2047 విజన్‌తో ముందుకు సాగుతున్నారని తెలిపారు.రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం నిధుల కేటాయింపులో తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని విమర్శించారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి వెళ్తే తిరిగి కేవలం 42 పైసలే వస్తున్నాయని, బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా వారానికోసారి ప్రెస్‌మీట్లు పెట్టడానికే పరిమితమవుతున్నారని విమర్శించారు. తాను వైద్య వృత్తిని సైతం పక్కనపెట్టి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. నిజామాబాద్ నగరంలో విలీనమైన గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. విలీన గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించే బాధ్యత తనదేనని, ప్రజలు జరుగుతున్న అభివృద్ధి పనులను గమనించాలని కోరారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే పింఛన్లు పొందుతున్న వారితో పాటు కొత్తగా అర్హత సాధించిన వారికీ నిబంధనల ప్రకారం పథకాల ప్రయోజనాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళా సాధికారత, రైతుల అభ్యున్నతి, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సాయరెడ్డి, బాగా రెడ్డి, డివిజన్ల కార్పొరేటర్లు బోజన్న, హరిచంద్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, రాజలింగం, అశోక్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

హరిజనవాడలో నీటి కష్టాలకు పరిష్కారం

కామారెడ్డి రూరల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ పాలకవర్గం ముందుకు సాగాలని నిరూపిస్తూ గూడెం గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ తన చొరవను చాటుకున్నారు. కామారెడ్డి మండలం గూడెం గ్రామంలోని హరిజనవాడ కాలనీలో నెలకొన్న నీటి కొరత సమస్యపై స్పందించిన ఆయన, కాలనీకి స్వయంగా వెళ్లి ప్రజల ఇబ్బందులను పరిశీలించారు.నీటి కోసం ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు తక్షణ ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో కొత్త మోటార్‌ను సమకూర్చి వెంటనే బిగింపజేశారు. సమస్యను తెలుసుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామంలో ఏ కాలనీలోనైనా ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడటమే గ్రామపంచాయతీ పాలకవర్గం బాధ్యత అని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ యాదగిరి గౌడ్ పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకే పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించే దిశగా పాలకవర్గం పనిచేయడం అభినందనీయమని కాలనీవాసులు పేర్కొన్నారు. తమ నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ యాదగిరి గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు రాధా, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ



ప్రజలు, హరిజనవాడ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మేయర్ సంజయ్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ మొదటి మేయర్ ధర్మపురి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలను నిర్వహించారు. నగరంలోని ప్రగతినగర్ లో ఉచితంగా పేద జంటలకు సంజయ్ వివాహాలు జరిపించారు. నగరంలోని పేద కుటుంబాలకు చెందిన కులాలకు, మతాలకు అతీతంగా 9 జంటలకు వివాహాల క్రతువును నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా గత 20 సంవత్సరాలుగా దాదాపు 250కి పైగా జంటలకు ఉచిత వివాహాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అప్పటి పీసీసీ చీఫ్, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ ఆశయాల మేరకు తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో గుర్తుండిపోవాలని సామూహిక ఉచిత వివాహాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం జరిగిన సామూహిక ఉచిత వివాహ వేడుకలకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జంటలను ఆశీర్వదించారు. సంజయ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, సీనియర్ నాయకులు మానాల మోహన్ రెడ్డి, కౌశపు శరత్, బలరాం, వేణురాజ్, కులాచారి వెంకటేష్, అపర్ణ, పుప్పాల విజయ తదితరులున్నారు.





గంజాయి మొక్కలు మత్తు పదార్థాలు ధ్వంసం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21(ప్రజా జ్యోతి)

9 ఎన్ డి పి ఎస్ కేసుల్లో పట్టుబడిన 402.184 కిలోల గంజాయి, 83 గంజాయి మొక్కలు, ఇతర మత్తు పదార్థాల ధ్వంసం.వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని 9 కేసుల్లో స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల నిర్వీర్యం.402.184 కిలోల గంజాయి, 83 గంజాయి మొక్కలు, 286 గ్రాముల ఆల్ప్రాజోలం, 40 గ్రాముల క్లోరల్ హైడ్రేట్ ధ్వంసం.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం.నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం పడకల్‌లోని శ్రీ మెడికేర్ సర్వీసెస్‌లో ధ్వంసం. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, వెల్లడికామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదైన 9 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 402.184 కిలోల గంజాయి, 83 గంజాయి మొక్కలు, 286 గ్రాముల ఆల్ప్రాజోలం, 40 గ్రాముల క్లోరల్ హైడ్రేట్ లను జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేసినట్లు జిల్లా ఎస్పీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఎం. రాజేష్ చంద్ర, తెలిపారు.జిల్లాలోని బిచ్కుంద, జుక్కల్, పెద్ద కొడపగల్, ఎల్లారెడ్డి, రామారెడ్డి, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 9 కేసుల్లో స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సురక్షిత గదిలో భద్రపరిచారు. కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ పరీక్షల కోసం అవసరమైన నమూనాలను పంపిన అనంతరం మిగిలిన మత్తు పదార్థాలను నిబంధనల ప్రకారం నిర్వీర్యం చేయాలని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ నిర్ణయించింది.ఈ మేరకు నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం పడకల్ గ్రామంలోని శ్రీ మెడికేర్ సర్వీసెస్‌లో ప్రభుత్వ నిబంధనలు, కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం శాస్త్రీయ పద్ధతిలో మత్తు పదార్థాలను ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..! డ్రగ్స్, గంజాయి వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలను కూడా ఇబ్బందుల్లోకి నెడుతుందని అన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై జిల్లా పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. డ్రగ్స్ విక్రయాలు, రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 112 నంబర్లకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, అలవాట్లను గమనిస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలని





సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కె. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూధన్, డీసీఆర్బీ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సాగు భూమి సంరక్షణ కార్యక్రమం

- ఖేత్ బచావో అభియాన్ - ఏవో భాను శ్రీ, ఏఈఓ బబిత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21(ప్రజా జ్యోతి)

నేల ఆరోగ్య పరిరక్షణ, భూసారాన్ని పెంపొందించడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం లక్ష్యంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెడ్డిపేట గ్రామంల'ఖేత్ బచావో "కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ మాట్లాడుతూ, రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి భూసార పరీక్షలు చేయించుకొని,వాటి ఫలితాల ఆధారంగా సమతుల్యంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వాడకుండా, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు.నేలలో సేంద్రియ కర్బనం పెంచడం,పంట మార్పిడి పద్ధతులు పాటించడం, నేలలోని పోషకాలను సమతుల్యంగా నిర్వహించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.రైతులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, దీర్ఘకాలంలో అధిక దిగుబడులు సాధించే దిశగా చర్యలు చేపట్టాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ బబిత గ్రామ సర్పంచ్ నాగుల పల్లి రాజేందర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



తులసి బృందా సహిత నారాయణ తులసి కళ్యాణం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21(ప్రజా జ్యోతి)

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ శివారులో గల శ్రీ శిరిడి సాయి ప్రేమ మందిరంలో వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాస చిలుకు ద్వాదశిని పురస్కరించుకొని శ్రీ తులసి బృంద సహిత ధాత్రి నారాయణ కళ్యాణం మహోత్సవం ఎంతో అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో ముఖ్యంగా చిలుకు ద్వాదశి రోజు తులసి బృందా సహిత నారాయణ తులసి కళ్యాణం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తులసి కళ్యాణం రోజు తులసి వనంలో భోజనం చేసిన వారికి తులసి నారాయణ ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరం వ్యవస్థాపకులు మంజుల విజయ్ కుమార్, ఆలయ అర్చకులు చండీ ప్రసాద్ శర్మ, డాక్టర్ విట్టల్ సావిత్రి దంపతులు, డాక్టర్ రాజేశ్వరరావు దంపతులు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తిప్పారం తండాలో సీసీ కెమెరాల ఏర్పాటు

- గ్రామస్తుల చొరవ అభినందనీయం - డీఎస్పీ శ్రీనివాసరావు

గాంధారి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. గాంధారి మండలం తిప్పారం తండాలో గ్రామస్తులు సొంత నిధులతో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మారుమూల తండాలో గ్రామస్తులంతా ఐక్యంగా ముందుకొచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా సదాశివనగర్ సీఐ వీరయ్య చౌదరి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను వ్యవసాయ పనులకు పరిమితం చేయకుండా ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. యువత డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని హితవు పలికారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి తమ ప్రాణాలను, కుటుంబాలను కాపాడుకోవాలన్నారు.గాంధారి ఎస్సై మహేందర్ మాట్లాడుతూ.. మారుమూల తండాలో శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారి ఆధ్వర్యంలో కోదండ రామాలయ నిర్మాణం చేపట్టడం గ్రామస్తుల భక్తి, పట్టుదలకు నిదర్శనమన్నారు. గ్రామంలో జరిగే కార్యక్రమాలకు పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.మాజీ సర్పంచ్ సుందరి- బిషన్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు పోలీసు అధికారులు సహకరిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో తిప్పారం తండా సర్పంచ్ గంగారాం, ఉపసర్పంచ్ గోపాల్, గొల్లడి, తిప్పారం సర్పంచులు, ఆలయ కమిటీ చైర్మన్ టీకారాం, వార్డు సభ్యులు తాన్ సింగ్, మోతిలాల్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను డిప్యూటీ తాసిల్దార్ మల్లయ్య స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 21 చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఉమలత, ఆర్ ఐ. నరేష్, జిపిఓ దుర్గా ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేజీబీవీ విద్యార్థినులకు సర్కారు కానుకలు

బంకర్ బెడ్స్‌తో పాటు విద్యా సామగ్రి పంపిణీ

గాంధారి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

కేజీబీవీ విద్యార్థినులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలతో బాలికల్లో ఆనందం వెల్లివిరిసింది. గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రభుత్వం అందించిన బంకర్ బెడ్స్‌ను శనివారం గ్రామ సర్పంచ్ రేణుక-సంజీవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు స్కూల్ బ్యాగులు, ట్రంక్ బాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, ఐడీ కార్డులు, బెల్టులు, టైలు, వైట్ షూస్, బ్లాక్ షూస్, సాక్స్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.





విద్యుత్ వైర్లతో గడ్డి కట్టలు దగ్ధం

రూ.5 వేల ఆస్తి నష్టం..

అధికారుల నిర్లక్ష్యంపై రైతు ఆవేదన

గాంధారి నవంబర్ 21(ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని మతు సంగం గ్రామంలో విద్యుత్ వైర్లు తగలడంతో గడ్డి కట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో రైతు చిన్నోళ్ల సాయిలుకు సుమారు రూ.5వేల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు.గ్రామంలోని వ్యవసాయ విద్యుత్ లైన్లు 11 కేవీ, ఎల్‌టీ లైన్లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని, వాటి మధ్యలో అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం



చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వాపోయారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వ్యవసాయ విద్యుత్ లైన్లలో వేలాడుతున్న వైర్లను సరిచేయడంతో పాటు అవసరమైన చోట అదనపు స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా, ప్రాణనష్టం సంభవించక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



తీర్మాన్‌పల్లిలో రహదారి ఆక్రమణ..

మరుగుదొడ్ల నిర్మాణంపై అధికారుల నిర్లక్ష్యం!

- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాధితురాలి ఆవేదన

- జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

?ఇందల్వాయి, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):

ఇందల్వాయి మండలం తీర్మాన్‌పల్లి గ్రామంలోని ఎస్సీ వార్డులో కొందరు వ్యక్తులు రహదారిని ఆక్రమించి అక్రమంగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అదే గ్రామానికి చెందిన తెడ్డు పుష్పలత ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు.?ఎస్సీ వార్డులోని ప్రధాన రహదారిపై తెడ్డు అబ్బయ్య, తెడ్డు పెద్దబ్బాయి, తెడ్డు మహేందర్ అనే వ్యక్తులు స్థలాన్ని కబ్జా చేసే ఉద్దేశంతో ముందుజాగ్రత్తగా మరుగుదొడ్లు నిర్మించి వినియోగిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. దీనివల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు.?ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే ఇందల్వాయి తహసీల్దార్ బాలయ్య, ఎంపీడీవో అనంతరావు, పంచాయతీ కార్యదర్శితో పాటు పలు శాఖల అధికారులకు







లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి స్పందన లేదని వాపోయారు. గ్రామ సర్పంచ్ తక్షణమే స్పందించి రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కల్పించుకుని, రహదారిని కబ్జా చేసిన వారిపై మరియు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెడ్డు పుష్పలత విజ్ఞప్తి చేశారు.

కన్నాపూర్‌లో ఉపాధి హామీ పనుల పరిశీలన పనులను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీఓ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 21

లింగంపేట్ మండలం కన్నాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.లింగంపేట్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ పరిశీలించి, పనుల పురోగతిపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ కూలీలకు పని కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడేలా పనులను చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించే లక్ష్యంతో పనులు నిర్వహించాలని తెలిపారు. పనులు నాణ్యతతో, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సర్పంచ్ సంజీవులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం చెరువులు, కుంటలు, నదులు, జలాశయాలే జీవనాధారంగా తరతరాలుగా చేపల వేట వృత్తిని కొనసాగిస్తున్న సంప్రదాయ గంగపుత్రులు, గుండ్ల బెస్తల జీవన విధానం ప్రత్యేకమైనది. ప్రకృతితో మమేకమై, నీటి ప్రవాహాలు, చేపల కదలికలు, వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ చేపల వేట సాగించడం వీరి వృత్తి నైపుణ్యానికి నిదర్శనం.రాష్ట్ర ప్రభుత్వాలు సంప్రదాయ మత్స్యకారులను తెలంగాణ ఏర్పాటు అయిన నుండి సరిగా గుర్తించకపోగా ఇతర కులస్తులకు సొసైటీలు చేస్తూ అసలైన గంగపుత్రుల జీవనోపాధిని కొల్లగొట్టుతున్నారు. ఓట్ల కోసం ప్రాధాన్యత ఇస్తు మా కులవృత్తిని దోపిడీ చేసే విధంగా జరగడం చాలా బాధాకరం అని విచారం చేశారు.ప్రాచీన కాలం నుంచి గంగపుత్రులు, గుండ్ల బెస్తలు తమ పూర్వీకుల నుంచి నేర్చుకున్న చేపల వేట పద్ధతులను నేటికీ కొనసాగిస్తున్నారు. వలలు, తెప్పలు, పడవలు, సంప్రదాయ చేపల వేట పరికరాలను ఉపయోగిస్తూ చెరువులు, నదులు, జలాశయాల్లో చేపల వేట సాగిస్తుంటారు. నీటిలో చేపల సంచారం గుర్తించడం, సరైన సమయంలో వల వేయడం, చేపలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం వంటి అంశాల్లో వీరికి అపారమైన అనుభవం ఉంటుంది. మత్స్యకారుల జీవితం ఎంతో కష్టసాధ్యమైనది. తెల్లవారుజామునే చేపల వేటకు బయలుదేరి, ఎండ, వాన, చలి వంటి ప్రకృతి పరిస్థితులను ఎదుర్కొంటూ కుటుంబ పోషణ కోసం శ్రమిస్తుంటారు. వారి శ్రమ కేవలం కుటుంబ జీవనోపాధికే పరిమితం కాకుండా, ప్రజలకు పోషకాహారమైన చేపలను అందిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా తోడ్పడుతుంది. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సంప్రదాయ గంగపుత్రులు, గుండ్ల బెస్తల చేపల వేట పద్ధతులను, వారి వృత్తి నైపుణ్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను గుర్తించి



ఆధునిక కాలంలో మత్స్యకార వృత్తి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి,వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, యువతకు ఈ సంప్రదాయ వృత్తి పై అవగాహన కల్పించాలి. గంగపుత్రుల సంప్రదాయం సంస్కృతికి ప్రతీక వారి చేపల వేట మన గ్రామీణ జీవనానికి జీవనాడి వారి శ్రమకు,వారి కుటుంబాలకు సంక్షేమం, వారి వృత్తికి భవిష్యత్తు కల్పించడం ప్రభుత్వం బాధ్యత, ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు నామాల లింబాద్రి,ఉపాధ్యక్షులు గడుకోల్ గణేష్, డైరెక్టర్ పిప్పరి గణేష్, పిట్టల గంగయ్య, పిప్పరి లింబాద్రి, నామాల రవి, పొట్టిగారి శ్రీను, జగన్, గంగాధర్ మరియు కుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నో బ్యాగ్ డే నిర్వహణ

సదాశివనగర్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల లొ నో బ్యాగ్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది అని ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నో బ్యాగ్ డేలో భాగంగా విద్యార్థులు నృత్యం చేస్తూ అలరించడం జరిగింది. అలాగే ఆంగ్లంలో కథలు చెప్పడం





జరిగింది మరియు విద్యార్థులు చేసిన వివిధ రకాల ఆర్ట్ క్రాఫ్ట్ సంబంధించిన చిత్రాలను ప్రదర్శించడం జరిగింది. నువ్వు దేవుడే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఎంతో సంతోషంగా ఆనందంగా గడిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడి నియామకం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 21

లింగంపేట్: మండలంలోని పోతాయిపల్లి గ్రామానికి చెందిన మహేందర్‌ను లింగంపేట్ మండల టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించారు.ఎల్లారెడ్డి పార్టీ ఇన్‌చార్జ్ సంపత్ గౌడ్ ఆదేశాల మేరకు మహేందర్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు మండల అధ్యక్షుడు పోకల సాయిరాం, పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు జైసింగ్, మండల యువజన అధ్యక్షుడు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఎనుగు సాయిలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 21

లింగంపేట్: ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి ఎదురుగుట్ల సంపత్ గౌడ్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండలం ఇలాపూర్ గ్రామానికి చెందిన ఎనుగు సాయిలును మండల టీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు మండల అధ్యక్షుడు పోకల సాయిరాం తెలిపారు .ఈ సందర్భంగా నాయకులు సాయిలుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రైతు కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, జిల్లా యువ అధ్యక్షుడు జై సింగ్, మండల యువ అధ్యక్షుడు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలికలకు హెచ్‌పీవీ టీకాలు పంపిణీ

గర్భాశయ క్యాన్సర్ నివారణకు టీకాలు ఎంతో కీలకం: వైద్యుల సూచన

ప్రజా జ్యోతి, లింగంపేట్ నవంబర్ 21

లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామంలో 67 మంది బాలికలకు హెచ్‌పీవీ (ఎహెచ్) టీకాలు వేశారు. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలిపారు. 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఈ టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చని వివరించారు.ఈ టీకాల కార్యక్రమం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బి. హిమబిందు పర్యవేక్షణలో నిర్వహించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణ, క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి: వెంకట్ గౌడ్

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 21

లింగంపేట్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా నాయకుడు వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేయడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం కొందరు అధికారులు లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, అలాంటి అధికారులపై జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులను సకాలంలో విడుదల చేసి పేద కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతిరామ్ నాయక్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



కోటాల్‌పల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు పూర్తి

గ్రామ ప్రజల సహకారంతో 100 శాతం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి

కామారెడ్డి రూరల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలం కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ ప్రజల సహకారంతో అర్హులైన కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి 100 శాతం ప్రక్రియను పూర్తి చేసినట్లు గ్రామ పంచాయతీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, ఉప సర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు గంగయ్య, లత, బాలయ్య, గీత, రమేష్, గ్రామ పాలన అధికారి అశోక్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఆకుల దిలీప్ కుమార్, పంచాయతీ ఆపరేటర్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 20 నుంచి డిసెంబర్ 18 వరకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారు ఈ పథకానికి అర్హులని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమన్వయంతో కోటాల్‌పల్లిలో బీమా నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడం పట్ల గ్రామ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.





ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యవతి

ఎల్లారెడ్డి, నవంబర్ -21(ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో హమాలి కుక్కల కిష్టయ్య కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాగ్యవతి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ద్వారా సొంత ఇల్లు కలగడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.అనంతరం మాజీ పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 7వ వార్డును గుడిసెలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.అలాగే ఇటీవల వార్డులో 31 మంది లబ్ధిదారులకు నూతనంగా పింఛన్లు మంజూరు కాగా, వారికి మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. వార్డు అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని వెల్లడించారు.వార్డు అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులకు ప్రశాంత్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కౌన్సిలర్లు సయ్యద్ గఫర్, తిరుపతి, శివానంద్, దశరథ్, కోఆప్షన్ సభ్యులు వసీం, వహీద్, పప్పు వెంకటి తదితరులు పాల్గొన్నారు.



కన్నుల పండువగా తులసి బృందా సహిత ధాత్రి నారాయణ కళ్యాణ మహోత్సవం

కార్తీక మాస చిలుకు ద్వాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు.. భక్తుల ఆధ్యాత్మిక సందడి







కామారెడ్డి రూరల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ శివారులోని శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరంలో కార్తీక మాస చిలుకు ద్వాదశిని పురస్కరించుకొని శ్రీ తులసి బృందా సహిత ధాత్రి నారాయణ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణోత్సవం భక్తులకు కనుల పండువగా నిలిచింది. కార్తీక మాస పవిత్రతను చాటుతూ ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ తులసి బృందా సహిత ధాత్రి నారాయణ కళ్యాణ వేడుకలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో చిలుకు ద్వాదశికి ఎంతో విశిష్టత ఉందని తెలిపారు. ఈ పవిత్రమైన రోజున తులసి బృందా సహిత నారాయణ కళ్యాణం నిర్వహించడం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమమని పేర్కొన్నారు. తులసి కళ్యాణం సందర్భంగా తులసి వనంలో భోజనం చేసిన వారికి తులసి నారాయణుల అనుగ్రహం, ఆశీస్సులు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. భక్తులు కార్తీక మాసంలో దీపారాధనలు, పూజలు, దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ వేడుకల్లో శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరం వ్యవస్థాపకులు మంజుల విజయ్ కుమార్, ఆలయ అర్చకులు చండీ ప్రసాద్ శర్మ, డాక్టర్ విట్టల్ సావిత్రి దంపతులు, డాక్టర్ రాజేశ్వరరావు దంపతులు, మహిళా భక్తులు, గ్రామ పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు.కార్తీక మాస పవిత్రతను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ తులసి బృందా సహిత ధాత్రి నారాయణ కళ్యాణ మహోత్సవం భక్తుల్లో భక్తిభావాన్ని నింపింది. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో సందడిగా మారింది.

మండల ప్రథమ విద్యార్థినికి రూ.10 వేల నగదు పురస్కారం

‘చదువుకో తెలంగాణ’ కార్యక్రమంలో భాగంగా

దీపిక యాదవ్‌కు సత్కారం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 20

లింగంపేట్ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘చదువుకో తెలంగాణ’ కార్యక్రమంలో భాగంగా భవానిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని గాండ్ల దీపిక యాదవ్‌కు రూ.10 వేల నగదు బహుమతితో పాటు మెమెంటో అందజేశారు.పదో తరగతిలో 562 మార్కులు సాధించి లింగంపేట మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన దీపిక యాదవ్, ప్రస్తుతం బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తోంది. ఈ సందర్భంగా శనివారం భవానిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్లారెడ్డి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ శంకర్ నాయక్ సంస్థ తరఫున రూ.10 వేల నగదు పురస్కారంతో పాటు మెమెంటోను అందించి విద్యార్థినిని సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతో పాటు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందిన దీపిక యాదవ్ ప్రతిభ అభినందనీయమన్నారు. విద్యార్థిని విజయానికి అండగా నిలిచిన తల్లిదండ్రులను అభినందిస్తూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు మరింత బలాన్ని చేకూర్చవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



వర్జన్ తండా పోడు భూముల సమస్యపై జిల్లా అటవీ అధికారితో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

సిరికొండ, ప్రజా జ్యోతి

వర్జన్ తండా గ్రామపంచాయతీకి చెందిన పోడు భూముల రైతులు అటవీ అధికారుల నుంచి నోటీసులు అందుకుంటూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ వెల్మ భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే స్పందించి జిల్లా అటవీ శాఖ అధికారితో పాటు సిరికొండ రేంజ్ ఆఫీసర్ తో ఫోన్‌లో మాట్లాడటం జరిగింది.ఈ సమస్యపై త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే రైతులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పాత భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలిగించకుండా చూడాలని సంబంధిత అటవీ అధికారులకు సూచించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో వర్జన్ తండా సర్పంచ్ బనవత్ బుజ్జీ మోజిరాం,రైతులు పాల్గొన్నారు



వరి పంటకు ప్రత్యామ్నాయంగా పొద్దుతిరుగుడు పంట సాగు

ఎల్లారెడ్డి, నవంబర్ -21(ప్రజా జ్యోతి)

మండలంలోని అడవిలింగాల గ్రామంలో పోలీస్ రాజు వ్యవసాయ క్షేత్రంలో జీరో టిలరింగ్ పద్ధతిలో పొద్దుతిరుగుడు పంట సాగు గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు సుధా మాధురి అవగాహన కల్పించారు.ఎల్ నినో ప్రభావంతో వానాకాలంలో వర్షాలు సరిగా కురవలేదు కాబట్టి రైతులు బోర్ల వద్ద, చెరువు పారకం కింద వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా అడవిలింగాల గ్రామంలో వరి కోతలు అయిన తర్వాత దుక్కి చేయకుండానే పొద్దుతిరుగుడు పంటను ఏ విధంగా సాగు చేయాలో చూపించారు.ఈ విధానం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, కాబట్టి రైతులు వరి కోతలు అయిన వెంటనే దుక్కి చేయకుండానే నీరు పారపెట్టి తేమ ఉన్నప్పుడే పొద్దుతిరుగుడు గానీ, మొక్కజొన్న గానీ సాగు చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ సుధా మాధురితో పాటు మండల వ్యవసాయ అధికారి శోభ, వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, రైతులు పోలీసు రాజు, గుడిపల్లి వెంకటరామిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



బడా రామ్ మఠ్ భూముల్లో బస్ డిపో నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రైతుల ధర్నా

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్ కల్ రోడ్డులో ఉన్న బడా రామ్ మఠ్ కు చెందిన సాగులో ఉన్న వ్యవసాయ భూముల్లో బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు వేయడాన్ని నిరసిస్తూ, బడా రామ్ మఠ్ కౌలు రైతుల ఆధ్వర్యంలో శనివారం ధర్నా చౌక్ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల కన్వీనర్ ఆకుల పాపయ్య, కో-కన్వీనర్ ముత్యాల నర్సారెడ్డి, లింగం తదితరులు మాట్లాడుతూ “గత 140 సంవత్సరాలకు పైగా మఠానికి ఎకరానికి 5 వేల రూపాయలు కౌలు చెల్లిస్తూ తాము ఈ భూములను సాగు చేసుకుంటున్నామన్నారు. ఎస్సీ, బీసీ, ఇతర కులాలకు చెందిన భూమిలేని రైతులందరూ ఈ భూములపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామన్నారు. బడా రామ్ మఠ్ వ్యవసాయ భూముల్లో దేవాదాయ శాఖ పెత్తందారీ దౌర్జన్యం నశించాలని, రెవెన్యూ శాఖ ఏకపక్ష నిర్ణయాలు సరికాదని, బడా రామ్ మఠ్ వ్యవసాయ భూముల్లో ఆర్టీసీ అక్రమ కబ్జా నశించాలని, నాగారం ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆర్టీసీ బస్సుకి కేటాయించాలని, న్యాల్ కల్ రోడ్డులో తీవ్రమైన ట్రాఫిక్ ఏర్పడుతున్నందున మరో బస్ డిపోను నాగారం ప్రాంతానికి మార్చాలని, పంట పండించే వ్యవసాయ భూములను గుంజుకోవద్దని రైతులు డిమాండ్ చేశారు. “బడా రామ్ మఠ్ భూములపై రామ్ మఠానికే అధికారం ఉందని, దేవాదాయ శాఖ పెత్తనం వద్దని రైతులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, ముత్యాల నర్సారెడ్డి, అంబదాస్, ఆకుల శ్రీనివాస్, రవి, శ్రీను , లావణ్య, లక్ష్మి, గంగమణి,రావు, లింగం, శివ, కిరణ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



సాలూర జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా మాక్ పార్లమెంట్ విద్యార్థుల ప్రతిభకు వేదిక

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు ఎంఈఓ రాజీ మంజుష

సాలూర

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు, ప్రతిపక్ష నాయకుల పాత్రలు పోషిస్తూ పార్లమెంట్ సమావేశాలను నిర్వహించారు.ప్రజారోగ్యం, ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి, విద్యా ప్రమాణాలు, పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలపై విద్యార్థులు చర్చిస్తూ ప్రశ్నలు లేవనెత్తారు. సంబంధిత మంత్రుల పాత్రలు పోషించిన విద్యార్థులు వాటికి సమాధానాలు ఇచ్చారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, ప్రశ్నించే తత్వం, నాయకత్వ లక్షణాలు, వాక్చాతుర్యం, ఆత్మవిశ్వాసం, చర్చలు, సంప్రదింపుల నైపుణ్యాలను పెంపొందించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజుష మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు చదువుతో పాటు సమాజం, దేశ పాలన, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు వివిధ పాత్రలను సమర్థవంతంగా పోషిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని పేర్కొని వారిని అభినందించారు.కార్యక్రమానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దండు రాజ్ కుమార్, బగారే లక్ష్మి సారథ్యం వహించగా, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ రాజీ మంజుష మార్గదర్శనం చేశారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు గంధం సాయిలు, సంగీత్ రావు, అబ్బయ్య, జ్యోత్స్న, విజయలక్ష్మి, స్వర్ణలత, మేడి రవి, అక్షయ్ కుమార్ జాదవ్, అంజన, విక్రమ్, శ్రీకాంత్ రెడ్డి, యశశ్రీ, సునీత, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.



క్యాసంపల్లి తండాలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

170 కుటుంబాలకు ఆన్‌లైన్ నమోదు..

అర్హులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కామారెడ్డి రూరల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం క్యాసంపల్లి తండా గ్రామపంచాయతీలో శుక్రవారం ప్రారంభమైంది. గ్రామంలో అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం 170 కుటుంబాలకు ఆన్‌లైన్ ఎంట్రీ పూర్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 20 నుంచి డిసెంబర్ 18 వరకు తెలంగాణలోని అన్ని జిల్లాలు, గ్రామాల్లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ పథకం 18 సంవత్సరాలు నిండిన, 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన అర్హులకు వర్తిస్తుందని అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని జీవిత బీమా భరోసా పొందాలని సూచించారు.నమోదు కార్యక్రమానికి హాజరయ్యే గ్రామ ప్రజలు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాణి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్, కార్యదర్శి పద్మావతి, కంప్యూటర్ ఆపరేటర్లు, జీపీఓలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 21

ముప్కాల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై పిల్లల విద్యాభ్యాసం, చదువులో పురోగతి, క్రమశిక్షణ తదితర అంశాలపై చర్చించారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతిరోజూ ఇంటి వద్ద కూడా చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్ సబ్ స్టేషన్‌లో పిచ్చి మొక్కల తొలగింపు

తిమ్మాపూర్,21నవంబర్ (ప్రజాజ్యోతి):

గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగిపోయాయి. శనివారం వాటిని తొలగించారు. పంచాయతీ సిబ్బంది, అదనపు సిబ్బంది కలిసి పని చేశారు. సర్పంచ్ పుప్పాల నరేష్ స్వయంగా పర్యవేక్షించారు. పనులు పూర్తి చేయించారు. సర్పంచ్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ ఆవరణ నిండా పిచ్చి మొక్కలు తొలగించడం వల్ల పరిసరాలు శుభ్రంగా ఉంటే విద్యుత్ సరఫరాకు ఆటంకం ఉండదు. సిబ్బంది కూడా సురక్షితంగా పని చేయగలరు అని స్పష్టం చేశారు.మౌలిక సదుపాయాలు, ప్రజల భద్రత, సేవలు ఇవి తన బాధ్యత అని సర్పంచ్ చెప్పారు. కర్తవ్యనిష్ఠతో పని చేస్తున్నానన్నారు. క్షేత్రస్థాయిలో పనులు చూసుకుంటున్నారు గ్రామాభివృద్ధిలో అందరికీ ఆదర్శంగా నిలవాలని, ఊరిలో ఉన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీసిటీ లైన్ మేన్ రామచందర్, మరియు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బీజేవైఎం ఇందూరు జిల్లా కార్యదర్శిగా తూంపల్లి రాజు నియామకం

సిరికొండ, ప్రజా జ్యోతి

భారతీయ జనతా పార్టీ యువజన విభాగం (బీజేవైఎం) ఇందూరు జిల్లా కార్యవర్గంలో తూంపల్లి రాజుకు జిల్లా కార్యదర్శిగా నియామకం లభించింది. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని ఇందూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ కులాచారి పటేల్ , జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ , బీజేవైఎం ఇందూరు జిల్లా అధ్యక్షులు రత్నగిరి వంశీ గౌడ్ ,చింతకుంట రామస్వామి ,పోతుగంటి మధు , చౌటుపల్లి ప్రభాకర్ , బందెల ధర్మపురి తదితరులు పాల్గొన్నారు.తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి తూంపల్లి రాజు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా యువతను సంఘటితం చేస్తూ, యువమోర్చా బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.నూతన బాధ్యతలు చేపట్టిన తూంపల్లి రాజుకు పలువురు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



కమ్మర్ పల్లిలో హిత చింతక్ అభియాన్ కరపత్రాల ఆవిష్కరణ

రూ.20 సభ్యత్వంతో జిల్లా వ్యాప్తంగా

విశ్వహిందూ పరిషత్ సభ్యత్వ నమోదు

కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 21 :

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిత చింతక్ అభియాన్‌లో భాగంగా శనివారం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 22వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా రూ. 20 సభ్యత్వ రుసుముతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 1964లో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున సమాజ సంస్కార, సేవ, సురక్ష అనే మూడు ప్రధాన లక్ష్యాలతో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించిందని తెలిపారు. సంస్థ ఏర్పాటైన నాటి నుంచి హిందూ ధర్మ పరిరక్షణ, భారతీయ సంస్కృతి సంప్రదాయాల ప్రచారం, సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా లక్షా పది వేల శాఖల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని, ప్రపంచంలోని సుమారు 100 దేశాల్లో సంస్థ సంపర్క కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు.హిత చింతక్ అభియాన్ ద్వారా ప్రజల్లో ధార్మిక చైతన్యం, దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా సత్సంగాలు, సేవా కార్యక్రమాలు, విద్య, ఆరోగ్య కార్యక్రమాలు, గోరక్షణ, ధర్మ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఆరు లక్షల గ్రామాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మప్రసార ప్రముఖ్ ఉట్నూర్ రాజశేఖర్, కమ్మర్ పల్లి ప్రఖండ అధ్యక్షులు భోగ రామస్వామి, ఆమేడ నరేందర్, నాంపల్లి నరసయ్య, ఉట్నూర్ ప్రసాద్, మహేష్, ఎగోళం క్రాంతి, లోకేష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



నాలుగు రోజుల పసికందు ఆరోగ్యంపై ఆందోళన.. నీలోఫర్‌కు తరలింపు

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆరోపణలు

ఆక్సిజన్‌తో హైదరాబాద్‌కు తరలించిన 108 సిబ్బంది..

ఈఎంటీ కృష్ణస్వామి, పైలట్ మహేష్‌కు తల్లిదండ్రుల కృతజ్ఞతలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై మరోసారి ఆరోపణలు వెల్లువెత్తాయి. నాలుగు రోజుల వయస్సున్న పసికందు అనారోగ్యంతో బాధపడుతున్నా ఆసుపత్రి సిబ్బంది సకాలంలో స్పందించలేదని చిన్నారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన బాల నరసింహులు భార్య భాగ్యలక్ష్మికి పురిటి నొప్పులు రావడంతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ వైద్య సిబ్బంది సాధారణ ప్రసవం చేయగా ఆడపిల్ల జన్మించింది. అయితే పుట్టిన నాలుగు రోజుల నుంచి చిన్నారి తీవ్రంగా ఏడుస్తూ, 101 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు ఆసుపత్రి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు చిన్నారిని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించగా రక్తకణాలు గణనీయంగా తగ్గినట్లు పరీక్షల నివేదికలో వెల్లడైందని తెలిపారు. చిన్నారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో ఆ నివేదికలను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి చూపించగా, తమ పరిధిలో చికిత్స సాధ్యం కాదని హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించినట్లు తల్లిదండ్రులు ఆరోపించారు.

ఆపద సమయంలో అండగా నిలిచిన 108 సిబ్బంది

చిన్నారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ ఈఎంటీ కృష్ణస్వామి, పైలట్ మహేష్ ఆక్సిజన్ సదుపాయంతో చిన్నారిని సురక్షితంగా హైదరాబాద్‌కు తీసుకెళ్లేందుకు కృషి చేశారు. ప్రయాణ సమయంలో చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, అవసరమైన సూచనలు చేస్తూ వారికి అండగా నిలిచారు.

కృష్ణస్వామి సేవలకు తల్లిదండ్రుల ప్రశంసలు

అత్యవసర పరిస్థితుల్లో రోగులను హైదరాబాద్‌కు తరలించే సమయంలో ఈఎంటీ కృష్ణస్వామి రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్నారని పలువురు అభినందిస్తున్నారు. ఈ చిన్నారి విషయంలోనూ బాధ్యతగా వ్యవహరించి సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడంలో సహకరించిన కృష్ణస్వామి, పైలట్ మహేష్‌కు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించాలి

మరోవైపు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, సామాన్య రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, చిన్నారుల ఆరోగ్య విషయంలో



మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. నాలుగు రోజుల పసికందు ఆరోగ్య సమస్యను సకాలంలో గుర్తించి తగిన వైద్య సహాయం అందించడంలో ఏమైనా నిర్లక్ష్యం జరిగిందా అనే అంశంపై ఆసుపత్రి ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మాదకద్రవ్యాలకు గంజాయి కి విద్యార్థులు దూరంగా ఉండాలి: మండల వైద్యాధికారి డాక్టర్ అరవింద్

సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి వల్ల వ్యక్తిగత జీవితంపై, కుటుంబ వ్యవస్థపై, సమాజంపై పడే ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల వినియోగం పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల ఆరోగ్య అధికారి డాక్టర్ అరవింద్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరంగా తెలియజేశారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలతో పాటు ఇతర నిషేధిత మాదకద్రవ్యాలు మనిషి ఆరోగ్యాన్ని ఏ విధంగా దెబ్బతీస్తాయో వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల మెదడు పనితీరు దెబ్బతినడం, జ్ఞాపకశక్తి తగ్గడం, ఆలోచనా శక్తి మందగించడం, మానసిక ఆందోళనలు పెరగడం, శారీరక ఆరోగ్యం క్షీణించడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఒకసారి మాదకద్రవ్యాలకు అలవాటు పడితే వాటి నుంచి బయటపడటం ఎంతో కష్టతరమవుతుందని, అందువల్ల అలాంటి అలవాట్లకు ప్రారంభంలోనే దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ గారు విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వేసుకునే అత్యంత కీలకమైన దశ అని, ఈ సమయంలో విద్యార్థులు తమ లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. చెడు స్నేహాలు, తాత్కాలిక ఆకర్షణలు, ఇతరుల ప్రలోభాలకు లోనై తమ అమూల్యమైన జీవితాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హితవు పలికారు. చదువుతో పాటు క్రీడలు, యోగా, వ్యాయామం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగానికి గురైనట్లు గమనించినా, అలాంటి వాటి విక్రయం లేదా సరఫరా గురించి తెలిసినా బాధ్యతాయుతంగా పెద్దలకు, ఉపాధ్యాయులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలోని విద్యను అందించడమే కాకుండా, సమాజంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, భావి భారత నిర్మాతలు అని, వారి చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని తెలిపారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం అనేది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, అది కుటుంబాలను విచ్ఛిన్నం చేసి, సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారే తీవ్రమైన సామాజిక సమస్య అని ఆయన పేర్కొన్నారు. క్షణికమైన ఆనందం కోసం జీవితకాలపు సంతోషాన్ని కోల్పోవద్దని, చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రుల ఆశలను, ఉపాధ్యాయుల ఆకాంక్షలను వమ్ము చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. ప్రతి విద్యార్థి తన ఆరోగ్యాన్ని, తన భవిష్యత్తును, తన కుటుంబ గౌరవాన్ని కాపాడుకునే బాధ్యతను గుర్తించుకోవాలని అన్నారు. అలాగే మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ఒక్క ప్రభుత్వానికో, ఒక్క శాఖకో పరిమితమైన బాధ్యత కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహ సంబంధాలు, అలవాట్లపై సానుకూల దృష్టి సారించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నిరంతరం మార్గదర్శకత్వం వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి,మండల ఆరోగ్య అధికారి డాక్టర్ అరవింద్, సూపర్వైజర్ నిర్మల, ఏఎన్ఎం స్వరూప,ఆశా వర్కర్ శ్వేత,ఉపాధ్యాయ బృందం, మరియు విద్యార్థులు పాల్గొన్నారు



మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతాం

ఎన్‌హెచ్ఆర్‌పీఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సదానంద్

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 21

ఇందల్వాయి: మానవ హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు చట్టబద్ధంగా కల్పించిన హక్కులను చేరవేసేందుకు నిరంతరం కృషి చేస్తామని నిజామాబాద్ జిల్లా ఎన్‌హెచ్ఆర్‌పీఎఫ్ కార్యదర్శి డాక్టర్ సదానంద్ తెలిపారు. ఎన్‌హెచ్ఆర్‌పీఎఫ్ జాతీయ సమావేశం ఏర్పాట్లలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి సమావేశం నిర్వహించేందుకు డైనమిక్ లీడర్స్ ఈరోజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలానికి చెందిన డాక్టర్ సదానంద్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించిన నేపథ్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు.అనంతరం డాక్టర్ సదానంద్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వపరంగా లభించాల్సిన అన్ని రకాల హక్కులను తెలియజేస్తూ, మానవ హక్కుల విలువలను ప్రభుత్వానికి వివరించి, చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం ముందుండి పోరాడుతామని తెలిపారు.ఎ ప్రజలకు న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం జోనల్ ప్రెసిడెంట్ సతీష్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఎల్లవేళల ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ తరఫున ప్రభుత్వం ద్వారా సంబంధిత ప్రభుత్వ పథకాలు వివరాలు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో డైనమిక్ లీడర్స్ భాస్కర్ రాజు, సాయిబాబా, నవీన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ మందిరం వద్ద అయ్యప్ప మాలధారణ ప్రారంభం

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప దీక్ష స్వీకరించిన

భక్తులు 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్ష

సాలూర

మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. తొలిరోజు సాలూర గ్రామానికి చెందిన పలువురు భక్తులు గురుస్వామి లోక లక్ష్మణ్, ఏకచక్రపురం అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ మహారాజ్ సమక్షంలో అయ్యప్ప మాలను ధరించి దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.మాలధారణ చేసిన స్వాములు 41 రోజుల పాటు కఠిన నియమ నిష్ఠలను పాటిస్తూ ప్రతిరోజూ తెల్లవారుజామున పూజలు, భజనలు, ఆధ్యాత్మిక చింతనతో దీక్షను కొనసాగించనున్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రాజా గౌడ్, హన్మంత్, సంజీవ్, సాయిలు, శివకాంత్ పటేల్, రమేష్, శివరాజ్, మణికంఠ, జై శివ, రాజు తదితర స్వాములు, కన్నెస్వాములు మాలధారణ స్వీకరించారు.



మహాత్మ జ్యోతిరావ్ పూలే స్మారక ప్రజ్ఞా పాటవ పోటీలను జయప్రదం చేయాలి: ప్రిన్సిపల్ ఆర్ నర్సయ్య

సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంలోని పాఠశాలలో నిర్వహించే ప్రజ్ఞా పాటవా సామాజిక సమానత్వం, విద్యా వికాసం, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు, భారత సామాజిక విప్లవోద్యమ పితామహుడు, సత్యశోధక్ సమాజ్ వ్యవస్థాపకుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతి (నవంబర్ 28)ని పురస్కరించుకొని, సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నవంబర్ 23న సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించే సిరికొండ మండలస్థాయి మహాత్మ జ్యోతిరావ్ పూలే స్మారక ప్రజ్ఞా పాటవ పోటీలను జయప్రదం చేయాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య తెలిపారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి, తార్కిక విశ్లేషణ, సామాజిక బాధ్యత, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజాన్ని అర్థం చేసుకునే విజ్ఞానాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, మార్పును తీసుకురాగల ఆలోచనా విధానాన్ని పెంపొందించాలన్నది మహాత్మా పూలే ఆశయమని, ఆ స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపే దిశగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ పోటీల్లో భాగంగా వ్యాసరచన, చదరంగం (చెస్), చిత్రలేఖనం, పాటలు, జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షలను నిర్వహించనున్నారు. వ్యాసరచనలో 'విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం', చిత్రలేఖనంలో 'నీటిని పొదుపు చేద్దాం -- భవిష్యత్తును కాపాడుదాం' అనే అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. చదరంగం పోటీని ఓపెన్ టోర్నమెంట్‌గా నిర్వహించనుండగా, పాటల పోటీలో సామాజిక స్పృహ, తెలంగాణ జానపద, దేశభక్తి గీతాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జనరల్ నాలెడ్జ్ పరీక్షలో కరెంట్ అఫైర్స్, చరిత్ర, భూగోళశాస్త్రం, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, సంస్కృతి, ప్రముఖ మహనీయులకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు ఉంటాయి.సిరికొండ మండలంలోని అన్ని



ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించి, ఈ పోటీలకు పంపించాలని విజ్ఞప్తి చేయడమైనది.

తిమ్మాపూర్‌లో ఆసరా పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

మోర్తాడ్,నవంబర్21(ప్రజాజ్యోతి):

తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను గ్రామ సర్పంచ్ పుప్పాల నరేష్ అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల నరేష్ మాట్లాడుతూ, లబ్ధిదారులు మంజూరు పత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధితో పాటు అర్హులైన పేదలకు చేయూత అందించడానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సదానంద్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



శ్రీ భాష్యం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు క్షేత్ర సాయి పర్యటన

బాల్కొండ,(ప్రజాజ్యోతి) నవంబర్ 21:

బాల్కొండ మండలం లోని శ్రీ భాష్యం పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు క్షేత్ర పర్యటన లో భాగంగా చిట్టాపూర్ లోని సాయిబాబా ఆలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న వివిధ రకాల చెట్లు మరియు పూల మొక్కల గురించి ఉపాధ్యాయురాలు సంధ్య వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో పాఠశాల కరస్పండెంట్ భూస రత్నాకర్, ఉపాధ్యాయినులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

గాంధారి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంనికి చెందిన కోదండ ప్రకాష్ (22) పాత ఇనుప సామాన్లు సేకరించి విక్రయిస్తూ జీవనం సాగించేవాడు. వారం రోజుల క్రితం దుర్గానగర్ కాలనీలో ఓ ఇంటి ఆవరణలో ఉన్న పాత ఇనుప సామాన్లను తీసుకెళ్లి దుకాణదారుడికి విక్రయించాడు. విషయం తెలుసుకున్న ఇంటి యజమాని ప్రకాష్‌ను నిలదీసి సామాన్లు తిరిగి ఇవ్వడంతో పాటు అదనంగా నగదు చెల్లించాలని ఒత్తిడి చేసినట్లు తెలిసింది. దీంతో మనస్తాపానికి గురైన ప్రకాష్ మండల కేంద్రం శివారులోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

నిజామాబాద్‌లో ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ భద్రత

- 20 పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 29న నిర్వహించనున్న ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించనున్నారు. నిజామాబాద్ నగరంలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సీఆర్‌పీసీ) అమలు చేయనున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడాన్ని నిషేధించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షా కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను మూసివేయాలని సంబంధిత యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సౌండ్ సిస్టమ్ వినియోగించరాదని స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరంలోని ఎస్.ఆర్. జూనియర్ కాలేజీలు, సి.ఎస్.ఐ డిగ్రీ, జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ పాలిటెక్నిక్, నారాయణ జూనియర్ కాలేజ్, ఉమెన్స్ కాలేజ్, రవి హైస్కూల్, ఎస్.ఎఫ్.ఎస్ హైస్కూల్, నారాయణ హైస్కూల్, నిర్మల హృదయ హైస్కూల్, నిర్మల హృదయ జూనియర్ కాలేజ్, వాసు హైస్కూల్, వసుధ హైస్కూల్, గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ, కేర్ డిగ్రీ కాలేజ్, ఆదర్శ హిందీ మహావిద్యాలయ జూనియర్ కాలేజ్, ఎస్.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజ్, నలంద డిగ్రీ కాలేజ్ తదితర ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకుని ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆకాంక్షించారు. అభ్యర్థులందరికీ "ఆల్ ది బెస్ట్" తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- నగర మేయర్ కూరగాయల ఉమారాణి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు సెల్‌ఫోన్లకు పరిమితం కాకుండా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. పుస్తక పఠనం ద్వారా మానసిక వికాసంతో పాటు పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సులభమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతరెడ్డి రాజారెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పుస్తక ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎయిడ్స్ నియంత్రణలో నిజామాబాద్ జిల్లాకు సురక్షిత్ గుర్తింపు అభినందనీయం

- హెచ్ఐవి నియంత్రణలో 95-95-95 లక్ష్యాల సాధన దిశగా మెరుగైన పనితీరు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ జిల్లాలో హెచ్ఐవి / ఎయిడ్స్ నిర్ధారణ నియంత్రణ నివారణ కార్యక్రమాల అమలులో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డాప్యూ సిబ్బంది, కనబరిచిన పనితీరు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధనలో గణనీయమైన ప్రగతి కనబరిచి నిజామాబాద్ జిల్లా సురక్షిత కేటగిరిలో గుర్తింపు పొందిన నేపథ్యంలో డిప్యూటీ డైరెక్టర్ నరేష్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి రాజశ్రీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఐ డి ఓ సి లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నాకో ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మాన్ సమరోహ్ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సురక్షితగిరికి నిజామాబాద్ జిల్లా ఎంపికవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సురక్షిత గుర్తింపు జిల్లా యంత్రాంగం వైద్యానికి శాఖ ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులు సిబ్బంది ఐ సి టి సి, ఏ ఆర్ టి సి ఎస్ సి కేంద్రాలు స్వచ్ఛంద సేవా సంస్థలు సంబంధిత సిబ్బంది సమిష్టి కృషి సమన్వయంతో సాధ్యమైందని తెలిపారు. ఇంతటితో సంతృప్తి చెందకుండా ఇదే స్ఫూర్తితో హెచ్ఐవి నిర్ధారణ, నివారణ ,విస్తృత స్థాయిలో పరీక్షలు, సకాలంలో చికిత్స అందించడం, హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి నిరంతర వైద్య సేవలు కల్పించడం వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రజలను అవగాహన పెంపొందిస్తూ ఎయిడ్స్ నియంత్రణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నరేష్ రెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ, అడిషనల్ డైరెక్టర్ ఫనీ రేఖ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ భార్గవి, ఏఆర్టి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, డిపిఎం సుధాకర్, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, సి ఎస్ ఓ నవీన్ , సిపిఓ మోహిజ్ ,వై ఆర్ జి సుధాకర్ , సహాయోగి సమత, స్నేహ సొసైటీ శివ, సిఎస్సి కోఆర్డినేటర్ అఖిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నందిపేటలో అక్రమ కట్టడాలపై అధికారుల కొరడా!

(నందిపేట్, ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్రంలో పడిగెల చెరువు బఫర్ జోన్‌లో, పాలిటెక్నిక్ కళాశాల వద్ద చెరువు కట్టను ఆనుకొని నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ భవనాలను అధికారులు పాక్షికంగా కూల్చివేశారు.ప్రజల ఫిర్యాదుపై స్పందించిన అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య జేసీబీలతో తొలగింపు పనులు చేపట్టారు. గోడలు, మెట్లు, స్లాబులు నేలమట్టమయ్యాయి.అక్రమ కట్టడాలన్నింటినీ తొలగిస్తామని, ప్రభుత్వ భూములు, చెరువు కట్టల పరిరక్షణలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని ట్రైనీ కలెక్టర్, నందిపేట ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సురేష్ పామూరి స్పష్టం చేశారు. చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ముప్కాల్ మండల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి పత్రాలు

అర్హులకు పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి,
గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 21

ముప్కాల్ మండలానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి సీతక్కకు పలు వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్లు అందని లబ్ధిదారులకు తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే వివిధ కారణాలతో రిజెక్ట్ అయిన పెన్షన్ దరఖాస్తులను మరోసారి రీ వెరిఫికేషన్ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండలానికి అదనంగా మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని, ఇప్పటికే ఎల్ 3 జాబితాలో పేర్లు ఉండి ఇళ్లు మంజూరు కాక ఇబ్బందులు పడుతున్న అర్హులైన లబ్ధిదారుల పేర్లను ఎల్ 1జాబితాలోకి మార్చి వారికి కూడా ఇందిరమ్మ ఇళ్ల ఆమోదం కల్పించాలని కోరారు.అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, కొత్త అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రికి సమర్పించిన వినతి పత్రాల్లో పేర్కొన్నారు. వినతి పత్రాలపై మంత్రి సీతక్క తక్షణమే స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, త్వరలోనే అర్హులకు పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరుతో పాటు గ్రామాల అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కేటాయింపునకు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. చిన్న మండలమైన ముప్కాల్‌కు ఇప్పటికే అత్యధిక సంఖ్యలో పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి, మంత్రి సీతక్కలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన అర్హుల సమస్యలను కూడా పరిష్కరించి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.



పదో వార్డులో నూతన పెన్షన్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

ప్రజాజ్యోతి,భీంగల్, నవంబర్ 21:

భీంగల్ పట్టణంలోని పదో వార్డులో నూతనంగా మంజూరైన పెన్షన్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో మంజూరైన నూతన పెన్షన్లకు సంబంధించి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జేజే లత, జేజే నర్సయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. గజానంద్ పాల్గొన్నారు.



కొత్తగా మంజూరైన పెన్షన్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ”

ప్రజాజ్యోతి,ఏర్గట్ల, నవంబర్ 21:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన నూతన పెన్షన్లకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు మంజూరైన పెన్షన్ల పత్రాలను ఎంపీవో యుషఫ్ ఖాన్, గ్రామ సర్పంచ్ భూషణవేణి ప్రవీణ్ యాదవ్, ఉప సర్పంచ్ మూడ్ దయానంద్, పంచాయతీ కార్యదర్శి వనిత కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మహమ్మద్ హుస్సేన్, హేమలత, కారోబార్ శంకర్, గ్రామస్తులు కొండ శ్రీనివాస్, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షకు నిజామాబాద్‌లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

20 పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు..

100 మీటర్ల పరిధిలో ఆంక్షలు

ప్రజాజ్యోతి, బాల్కొండప్రతినిది



పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 29న నిర్వహించనున్న ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించనుండగా, నగరంలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద ఆంక్షలు

పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడాన్ని నిషేధించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సౌండ్ సిస్టమ్ వినియోగించరాదని స్పష్టం చేశారు.

20 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

నగరంలోని ఎస్.ఆర్. జూనియర్ కాలేజీలు, సి.ఎస్.ఐ డిగ్రీ, జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ పాలిటెక్నిక్, నారాయణ జూనియర్ కాలేజ్, ఉమెన్స్ కాలేజ్, రవి హైస్కూల్, ఎస్.ఎఫ్.ఎస్ హైస్కూల్, నారాయణ హైస్కూల్, నిర్మల హృదయ హైస్కూల్, నిర్మల హృదయ జూనియర్ కాలేజ్, వాసు హైస్కూల్, వసుధ హైస్కూల్, గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ, కేర్ డిగ్రీ కాలేజ్, ఆదర్శ హిందీ మహావిద్యాలయ జూనియర్ కాలేజ్, ఎస్.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజ్, నలంద డిగ్రీ కాలేజ్ తదితర విద్యాసంస్థల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఉల్లంఘనలకు కఠిన చర్యలు

పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు, పరీక్షా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగానే తమ పరీక్షా కేంద్రాలకు చేరుకుని, ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని సూచించారు. అభ్యర్థులందరికీ పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు.

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఉపసర్పంచుల ఫోరం ఇంచార్జ్‌గా అయినాల శ్రీకాంత్

నిజామాబాదు రూరల్ సిరికొండ ప్రజా జ్యోతి



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఉపసర్పంచుల ఫోరం ఇంచార్జ్‌గా తూంపల్లి గ్రామ ఉపసర్పంచ్ అయినాల శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈరోజు నిజామాబాద్ జిల్లాలో ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఉపసర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ, వారి సమస్యలు, హక్కులు, గ్రామాల అభివృద్ధి అంశాలపై సమిష్టిగా పోరాడేందుకు ఈ బాధ్యత తనకు మరింత ప్రోత్సాహాన్నిస్తుందని అయినాల శ్రీకాంత్ తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తనకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఉపసర్పంచుల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధిలో ఉపసర్పంచుల పాత్ర మరింత కీలకంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వికర్ పాషా మరియు జిల్లా అధ్యక్షులు మహేష్ వివిధ నియోజకవర్గ ఉపసర్పంచులు పాల్గొన్నారు

సావేల్ ఘాట్‌లో వైభవంగా గోదావరి హారతి

కార్తీక మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

మెండోరా,నవంబర్21(ప్రజాజ్యోతి):

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శనివారం రోజు సావేల్ ఘాట్‌లో జిల్లా, రాష్ట్ర గోదావరి హారతి కమిటీ ఆధ్వర్యంలో గోదావరి హారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళహారతి సమర్పించారు. నదీ తీరంలో దీపాల వెలుగులు, భక్తుల జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గోదావరి మాతకు హారతి ఇచ్చే కార్యక్రమాన్ని భక్తులు భక్తిపారవశ్యంతో తిలకించారు.కార్తీక మాసంలో గోదావరి నదికి హారతి ఇవ్వడం ద్వారా నదుల పవిత్రత, జలవనరుల పరిరక్షణ, ఆధ్యాత్మిక సంప్రదాయాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ సభ్యులు,తదితరులు పాల్గున్నారు.



చౌట్పల్లి పీ.హెచ్.సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డిప్యూటేషన్లు రద్దు చేయాలని డీఎంహెచ్ఓకు ఆదేశం

నిజామాబాద్,(ప్రజా జ్యోతి) నవంబర్ 21 :



కమ్మర్పల్లి మండలం చౌట్పల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, పీ.హెచ్.సీ నిర్వహణ తీరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. స్టాఫ్ నర్సు, స్వీపర్ మినహా ఇతర వైద్యులు, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో కలెక్టర్ వారి గురించి ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్, మరికొందరు సిబ్బంది డిప్యూటేషన్ పై ఇతర చోట్ల పని చేస్తున్నారని చెప్పడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ కి ఫోన్ చేసి రౌండ్ ది క్లాక్ పీ.హెచ్.సీలో వైద్యులు, సిబ్బంది లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే డిప్యూటేషన్ లను రద్దు చేయాలని ఆదేశించారు. పీ.హెచ్.సీ లోని రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్,, జనరల్ వార్డులు, ఫార్మసీ, ల్యాబ్, వ్యాక్సినేషన్ గది తదితర విభాగాలను సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందులను నిల్వ ఉంచే డ్రగ్ స్టోర్ రూం అస్తవ్యస్తంగా ఉండడం పట్ల స్టాఫ్ నర్సును మందలించారు. మధుమేహం, మలేరియా, డెంగీ వంటి వ్యాధుల నిర్ధారణ, వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి స్టాఫ్ నర్సును ప్రశ్నిస్తూ సమాధానాలు రాబట్టారు. కొన్ని రకాల ఔషధాల కాల పరిమితి ముగియనున్నట్లు గమనించిన కలెక్టర్, తక్షణమే ఇండెంట్ పంపించి అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. శీతలీకరణలో ఉంచాల్సిన ఔషధాలను ఫ్రిడ్జ్ లలోనే భద్రపరచాలని అన్నారు. గర్భిణీలకు ఏ.ఎన్.సీ చెకప్ లు క్రమం తప్పకుండా నిర్వహించాలని, హై రిస్క్ కేసులను ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేయాలని, ఈ.డీ.డీ క్యాలెండర్ ను పక్కాగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని సూచించారు. తాను మళ్లీ ఆకస్మిక తనిఖీకి వస్తానని, పరిస్థితిలో మార్పు కనిపించకపోతే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు.

సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గ్రామంలో అర్హులై ఉండి రాని వారికి కూడా పెన్షన్లు అందించేందుకు కృషి చేస్తాం

మోర్తాడ్,నవంబర్21(ప్రజా జ్యోతి):



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూత పెన్షన్లను నూతన లబ్ధిదారులకు శనివారం రోజున స్థానిక సర్పంచ్ గడ్డం అనిల్, ఉప సర్పంచ్ భూమారెడ్డి, వార్డు సభ్యులు, స్థానిక కార్యదర్శి స్వప్న, దొనకల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు జిన్నా, అరుణ్, భాష మల్లికార్జున్, అలలా రాజ్ కుమార్, చింతకింది రవి, గడ్డంసతీష్, అల్లపు ముత్యం, భాష మహేందర్ ల సమక్షంలో లబ్ధిదారులకు నూతన పెన్షన్లను స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గడ్డం అనిల్ ,ఉప సర్పంచ్ భూమా రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నూతన చేయూత పెన్షన్లు అర్హులై ఉండి కూడా రాని వారికి దరఖాస్తులు ఉంటే అర్హులైన వారికి, అందించేలా స్థానిక బాల్కొండ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన వారికి అందించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇన్చార్జి పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, గ్రామంలో అర్హులైన వారికి అందించేందుకు కృషి చేస్తున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

గుమ్మిర్యాల్‌లో 46 మందికి కొత్త చేయూత పెన్షన్లు మంజూరు

లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన సర్పంచ్

జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్

ప్రజాజ్యోతి, ఏర్గట్ల:

ఏర్గట్ల మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామంలో నూతనంగా మంజూరైన 46 చేయూత పెన్షన్ల ప్రొసీడింగ్ కాపీలను శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచ్ జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్ చేతుల మీదుగా ఈ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా తమ పాలకవర్గం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న తమకు చేయూత పెన్షన్లు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు, నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామకృష్ణ, కరోబార్ మారుతి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హిత చింతక్ అభియాన్ ప్రచార ప్రతుల విడుదల

హిందూ సమాజ ఐక్యత, ధర్మ పరిరక్షణే హిత చింతక్ అభియాన్ లక్ష్యం

ప్రజాజ్యోతి, ఏర్గట్ల:

విశ్వహిందూ పరిషత్ ఏర్గట్ల మండల ప్రఖండ ఆధ్వర్యంలో హిత చింతక్ అభియాన్ సభ్యత్వ నమోదుకు సంబంధించిన ప్రచార ప్రతులను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అభియాన్ ముఖ్య ఉద్దేశాలు, విశ్వహిందూ పరిషత్ ఆశయాలను ప్రజలకు వివరించారు.హిందూ సమాజ ఐక్యతను పెంపొందించడం, ధర్మ పరిరక్షణ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం, సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం హిత చింతక్ అభియాన్ ప్రధాన లక్ష్యాలని నిర్వాహకులు తెలిపారు. హిందూ సమాజంలోని ప్రతి ఒక్కరినీ సంఘటితం చేసి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడమే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉద్దేశమన్నారు. హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి హిత చింతక్ అభియాన్‌లో సభ్యత్వం తీసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967